


# సర్పంచ్ విధులు – భాధ్యతలు

## ఉప సర్పంచ్ ఎన్నిక మరియు విధులు

మరియు

## వార్డ్ సభ్యుల విధులు భాధ్యతలు

**V.SanjeevaRao,**
Faculty Member
Extension Training Centers
Bapatla

# సర్పంచ్ విధులు అధికారాలు [సెక్షన్ 25]

సర్పంచ్ ఎన్నిక

- గ్రామ పంచాయతీ అధ్యక్షుడు 'గ్రామ సర్పంచ్'
- సర్పంచ్‌ను ప్రత్యక్ష పద్ధతిలో ఓటర్లు నేరుగా ఎన్నుకుంటారు.
- సర్పంచ్ పదవీ కాలం ఐదేళ్లు.
- కనీసం 21 ఏళ్ల వయసు ఉండాలి.

## సర్పంచ్ అధికారాలు /విధులు – పాత్ర - వర్గీకరణ

ఏ. - చట్టపరమైన అధికారాలు/విధులు

బి. - పరిపాలనాపరమైన అధికారాలు/విధులు

సి. - అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ పాత్ర

## చట్టపరమైన అధికారాలు / విధులు

- ఉప సర్పంచ్ పదవికి ఖాళీ ఏర్పడితే, ఏర్పడిన నెలరోజులలోపు ఎన్నికకు ఏర్పాటు చేయాలి [ సెక్షన్ 25 ఏ]

- గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించుట [ సెక్షన్ 25బి]

- గ్రామ పంచాయతీ తీర్మానముల అమలుకై పంచాయతీ కార్యదర్శిపై  పరిపాలనాపరమైన నియంత్రణను కలిగివుండుట [సెక్షన్ 25సి]

- చట్టం ద్వారా కానీ లేదా చట్టం కొరకై ఆమోదించిన రూల్స్ కోసం గానీ ఈయబడిన అధికారాలను వినియోగించి సర్పంచ్ తనకు అప్పగించిన అన్నీ పనులు నెరవేర్చుట [ సెక్షన్ 25 డి]

- గ్రామ పంచాయతీ ఆమోదించిన తీర్మానముల మేరకు వ్యవహరించుట [ సెక్షన్ 25 జి]
- గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం పాల్గొనాలి [జి.ఓ.520, తెధి 01.07.2013]
- గ్రామ పంచాయతీ సమావేశముల తేధీలు నిర్ణయించుట,అధ్యక్షత మరియు నిర్వహించుట [ సెక్షన్ 37]
- సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు సభ్యులు ప్రజా సేవకులు [సెక్షన్ 258, ఐ.పి.సి.సెక్షన్.21] కాబట్టి ఆ హోదాలో చేసే పనులకు ప్రతిఫలాన్ని ఆశించరాదు[సెక్షన్ 29]

## అత్యవసర పరిస్థితులలోనూ, ప్రజారోగ్యము, భద్రతారీత్యా చట్టపరిధిలో స్వయం నిర్ణయాధికారం. [సెక్షన్ 33]

తుఫాను, వరదలు, భూకంపాలు, వంటి ప్రకృతి వైపరీత్యాలు , అంటువ్యాధులు, త్రాగు నీటి కొరత , అగ్నిప్రమాదం లేదా కట్టడాలు, నిర్మాణాలు కూలిపోవడం లాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు , ఒక్కొక్కసారి గ్రామా పంచాయతీని సమావేశపరిచి , ఆమోదం తీసుకునే సమయం లేకపోవచ్చును. అట్టిపరిస్థితులలో గ్రామపంచాయతీ ఆమోదం లేకుండానే పంచాయతీ కార్యదర్శితో సంప్రదించి సర్పంచ్ ప్రజాక్షేమం దృష్ట్యా ఏదైనా పనిని చేయుటకు ఆదేశించవచ్చును .అయితే ఏ పరిస్థితులలో ఆ పనిని చేపట్టవలసివచ్చిందో , తదుపరి జరగబోవు సమావేశంలో గ్రామపంచాయతీకి తెలియజేయాలి. ఒకవేళ ఆ పనిని ఆమోదించే అధికారం గ్రామపంచాయతీ కమిటీకి ఉంటె అట్టి విషయాన్ని ఆ గ్రామా పంచాయతీ కమిటీకి తెలియజేయాలి. అత్యవసర పరిస్థితులలో ఖర్చు బడ్జెట్ పరిధిని మించినచో ఆమోదం కొరకు జిల్లా పంచాయతీ అధికారి వారికీ తెలియజేయాలి.

## 2020 ఫిబ్రవరి 19వ తేదీన రాష్ట్ర గవర్నర్ గారు జారీచేసిన గజిట్ ఆధారంగా 249ఏ. మరియూ 249 బి. తను పరిచ్ఛేధములను చొప్పించటమైనది.

- 249 ఏ. ఇందులో వున్నదానితో సంబంధం లేకుండా 249వ పరిచ్ఛేధము సర్పంచ్ మరియూ ఉపసర్పంచ్ లకు వర్తించదు.
- 249 బి[1] జిల్లా కలెక్టర్ దృష్టిలో సర్పంచ్ లేదా ఉపసర్పంచ్ లను తొలగించుట లేదా తొలగించినట్లు భావించుటకు సంబంధించిన అంశాలు

I. సంబంధిత గ్రామ పంచాయతీ సక్రమంగా పనిచేయటానికి జిల్లా కలెక్టర్ లేదా కమిషనర్ లేదా ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను ఉపేక్షించినపుడు లేదా అమలుకు నిరాకరించినపుడు, లేదా

II. తన హోదాను లేదా తనకు సంక్రమించిన అధికారను దుర్వినియోగం చేసినపుడు

III. గ్రామ పంచాయతీ యొక్క నిధుల అపహరణకు పాల్పడినపుడు, లేదా

IV. తన కర్తవ్యములను నిర్వతించుటలో దుర్వర్తనకు పాల్పడినపుడు, లేదా

V. గ్రామ పంచాయతీ యొక్క కృత్యమునాకు హాని కలిగించడానికి చట్టం క్రింద తనకు సంక్రమించిన కృత్యములు మరియూ కర్తవ్యములను నిర్వర్తించుటలో నిరంతరం అతిక్రమించినపుడు లేదా నిర్వహణలో అసమర్ధుడయినప్పుడు

VI. వివరణకు ఒక అవకాశం ఇచ్చిన తరువాత సర్పంచ్ లేదా ఉపసర్పంచ్ లను జిల్లా కలెక్టర్ తొలగించవచ్చును

249 బి[2] ఉప పరిచ్ఛేధము [1] ఏమి వున్నప్పటికి, సర్పంచ్ లేదా ఉపసర్పంచ్ లను తొలగించినట్లు భావించవలెను.

[ఏ] G.O.MS.791 క్రింద జరపవలసిన విధంగా గ్రామసభలను నిర్వహించుటలో విఫలమయినట్లయితే

[బి]నిర్ధిష్ట కాలవ్యవధి లోపల గ్రామ పంచాయతీ ఖాతాలను ఆడిట్ చేయించటంలో వీరు విఫలమైనట్లయిన

[3] ఉప పరిచ్ఛేధము [1] మరియూ [2]ల తొలగించబడినట్లు భావించబడినట్లు తెలుప బడినప్పుడు తొలగించబడిన తేధి నుండి ఆరు[6] సంవత్సరాల కాలవ్యవధికి సభ్యుడిగా మరియూ సంధర్భానుసారంగా తిరిగి ఎన్నిక కబడటానికి అతను లేదా ఆమె అర్హత కలిగివుండరు.

[4] ఈ విధంగా ఏర్పడిన ఖాళీలను సాధారణ ఖాళీలుగా భర్తీ చేయబడవలెను.

[5] గ్రామపంచాయతికి చెందిన పరిపాలనలో సర్పంచ్ లేదా ఉపసర్పంచ్ లపై అభియోగాలు వచ్చినపుడు, ధర్యాప్తు కొరకు ఆరు[6]నెలల కాలానికి వారిని పదవినుండి తాత్కాలికంగా జిల్లా కలెక్టర్ తొలగించవచ్చు. అయితే ఈ తాత్కాలిక తొలగింపు 12 నెలలకి మించి వుండరాదు.

## పరిపాలనాపరమైన అధికారాలు

- వ్రాతపూర్వకంగా కానీ, మౌఖికంగా కానీ ఆదేశాలు జారీ చేసి ఏ గ్రామాభివృద్ధి అధికారి నుండి అయినా చట్టప్రయోజనాలకు సంబంధించిన సమాచారాన్ని అందచేయవలసినదిగా కోరవచ్చును(సె. 25 ఇ).
- సమావేశంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానము, సందేహ నివృత్తి చేయుట లేక తిరస్కరించుట.(సె.28 )
- సమావేశానికి అధ్యక్షత వహించుట , తీర్మానాలు అనుమతించుట , తిరస్కరించుట , మినిట్స్ వ్రాయటం, మినిట్స్ బుక్కులో సంతకం చేయటం.(సె.37 , క్లాజు 8 ,11 మరియు జి.ఓ.162 తేదీ 04 .04 .1997).
- గ్రామపంచాయతీ జారీ చేయు చెక్కులపై సంతకం చేసే అధికారం (జి.ఓ.నెం. 30 తేదీ 20 .01 .95 )
- ఎన్నికైన వెంటనే ఎన్నికల అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయని/ లేని సభ్యుల చేత ప్రమాణం చేయించడం.
- సంయుక్త కమిటీ ఏర్పాటులో కీలకపాత్ర (సె.42, 175: జి.ఓ.435, 15.07 .1994)

- గ్రామపంచాయతీ / మండల పరిషత్తు లేదా జిల్లా పరిషత్తు నిధులలో రెండు గ్రామాల మధ్య కూడా పంచాయతీ రాజ్ సంస్థలలోని ఏదేని సంస్థలో వివాదాలు పరిష్కారానికి జాయింటు యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేయటంలోసర్పంచు కీలక పాత్ర వహిస్తారు.
- తనిఖీ అధికారుల రిపోర్టును జవాబులు వ్రాసేలా సానుకూల చర్యలు చేపట్టుట
- గ్రామం వదిలి వెళ్ళినప్పుడు అధికారాలను మరియు రికార్డులను తనిఖీ అధికారుల పరిశీలనార్థం ఉపసర్పంచుకు అప్పగించుట (మెమో నెం. 3070 /పిటిఎస్ /1 /68 -3 తేదీ.16 .09 .1968 )
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ మరియు ఇతర పథకాలు అమలు పర్యవేక్షణ.
- గ్రామపంచాయతీ సిబ్బందియు పనితీరు - సామర్థ్యంపై రిపోర్టులు వ్రాయటం (జి.ఓ.యం.యెస్.నెం. 52 ,(పిటిఎస్-2 ) 4.2.99)
- పంచాయతీ సిబ్బందికి ఆకస్మిక సెలవు మంజూరు చేసే అధికారం.(మెమో నెం.76360 /మం-2/ఎ3 : తేదీ.26 .07 .2003 )
- జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ఫోటో గుర్తింపు కార్డులు పొందుట (జి.ఓ.486 తేదీ 17 .03 .1999 )

## సర్పంచ్ అధికారాల తాత్కాలిక అప్పగింత (డెలిగేషన్)

సర్పంచ్ తన అధికారాలలో కొన్నిటిని ఉపసర్పంచ్ కు అప్పగించవచ్చును. ఉపసర్పంచ్ లేని చోట పదవి ఖాళీగా ఉంటే ఎవరైనా సభ్యునికి డెలిగేట్ చేయవచ్చును. తన తరపున ఆ పనిచేయుటకు లేదా తన తరపున ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుటకు, సర్పంచ్ అట్టి వ్యక్తిని నియమించవచ్చును .పంచాయతీ రాజ్ చట్టం సెక్షన్ 26 (5) ప్రకారం సర్పంచ్ కు పై అధికారం సంక్రమించింది. అయితే ఈ పని పూర్తిగా రాతపూర్వకంగా వుంది తీరాలి. ఎవరికి, ఎంత సమయానికి, ఏ ఏ అంశాలపై అధికారం అప్పచెపుతున్నదీ స్పష్టంగా తెలపాల్సి వుంటుంది.

# అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ పాత్ర

1. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయటంలో లబ్ధిదారుల జాబితాలో సర్పంచ్ సంతకంతో పై అధికారులకు పంపుతారు.
2. Go no 540 date 24.03.1999 మేరకు డి.ఆర్.డి.ఎ. ఇతర లబ్ధిదారుల దరఖాస్తులపై సంతకం చేసే అధికారం.
3. Go no 427 date 09.03.1999 మేరకు స్వయం సహాయక సంఘాల సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులు.
4. Go no 77 పౌర సరఫరా శాఖ ( సి.ఎఫ్.) date 06.08.1998 మేరకు ఆహర కమిటీ చైర్మన్ హోదాలో చౌక ధరల దుకాణాల ఖాళీల ప్రకటన రేషన్ కార్డులు ధరల వివరాలు తాసిల్దార్ నుండి పొంది ప్రజలకు తెలియజేయాలి.
5. Go no 97 వాణిజ్య పన్నుల శాఖ - 1 date 31-3-1999 మేరకు ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు పథకం కొరకు ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మార్జిన్ మనీ విడుదల కావాలంటే సర్పంచ్ ధృవీకరించాలి.

6. సాంఘిక సంక్షేమ శాఖ సేవలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసే కమిటీలో సభ్యులు Go No.116 సాంఘిక సంక్షేమ శాఖ date 9.2.1999

7. గ్రామస్థాయి నీరు, పారిశుద్ధ్య కమిటీ చైర్ పర్సన్ హోదాలో గ్రామ స్థాయి నీటి సరఫరా ప్రణాళిక తయారీలో కీలకపాత్ర.

8. శాంతి భద్రతల నిర్వహణ లో సెక్షన్ 109 మరియు పోలీస్ మాన్యువల్ నెంబర్ 662 మేరకు శాంతి భద్రతల పరిస్థితి గురించి చర్చించాలి.

9. ప్రసార సాధనాలు రవాణా ఏర్పాటు విషయంలో సమస్యలను సంబంధిత శాఖ దృష్టికి తేవచ్చును.

10. భూసార పరిరక్షణ కు సంబంధించి వ్యవసాయ రెవెన్యూ అధికారుల సమన్వయ పరిచి రైతులకు తగు రీతిలో సమాచారం సలహాలు పొందే ఏర్పాటు చేయవచ్చును.

11. న్యాయస్థానాలకు సేవలు అందించడంలో కోర్టు వివాదాల సమయంలో సర్పంచుల సాక్ష్యము కోర్టు కీలకమైన సాక్ష్యంగా పరిగణనలోకి తీసుకోవచ్చు.

12. గ్రామపంచాయతీ బై లను తయారు చేయడంలో పంచాయతీ కార్యదర్శి కి సూచనలు సలహాలు ఇవ్వాలి.

13. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో సెక్షన్ 45 ప్రకారం ముఖ్య పాత్ర నిర్వహించ వలెను.

14. గ్రామపంచాయతీ ఆదాయ వనరులను సమీకరించడం లో కార్యదర్శి సూచనలు ఇవ్వడం.

15. కనీస వేతనాలు అమలు లో గ్రామంలో కనీస వేతనాలు అమలు చేయాల్సిందిగా తీర్మానం చేయించడం.

16. అంటరానితనం నిర్మూలన, మూఢవిశ్వాసాలను తొలగించడంలో సర్పంచ్ కృషి చేయాలి.

17. సరియైన తనిఖీలు కొలతలు అమలులో సెక్షన్ 133 మరియు ఐపీసీ pert 13 మేరకు పరిశీలించవచ్చు.

18. వ్యవసాయ అభివృద్ధికి సంబంధించిన పనులలో వ్యవసాయ శాఖకు రైతులకు సంధానకర్తగా ఉండాలి.

19. విద్యుత్ శాఖ పనితీరులో సహకారం చేయవచ్చు.

20. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తెచ్చి వినియోగించడంలో చొరవ చూపాలి.

21. గ్రామ స్థాయి బాల్య వివాహములు నిరోధించడం మరియు పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ చట్టం అమలు పర్యవేక్షించాలి.

22. గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య మరియు పోషక కమిటీ చైర్ పర్సన్ సంబంధిత శాఖలు అందించే సేవలను పర్యవేక్షించాలి.

23. గ్రామ స్థాయి సమన్వయ కమిటీ చైర్ పర్సన్ ప్రతినెలా నిర్వహించే మార్పు సమావేశాలలో సమీక్షించవచ్చు.

24. బెల్టుషాపుల నియంత్రణ కమిటీ చైర్ పర్సన్ వాటిని నియంత్రించడం ద్వారా ప్రజలకు పేదరికం నుంచి బయటకు వచ్చేందుకు కృషి చేయాలి.

# ఉప సర్పంచ్ ఎన్నిక మరియు విధులు

- ఎన్నిక కాబడిన సర్పంచ్ అందుబాటులో లేనపుడు ఉప-సర్పంచిగారు సర్పంచిగా వ్యవహిరిస్తారు. సె. 26(1)
- సర్పంచ్ గారు 15 రోజులకు మించి గ్రామములో లేనట్లయితే ఉపసర్పంచ్ గార్కి సర్పంచ్ అధికారాలు సంక్రమిస్తాయి. సె.26(2)
- సర్పంచ్, ఉపసర్పంచ్ ఇద్దరు 15 రోజులకు మించి ఊర్లో లేనట్లయితే కమీషనరుగారు సభ్యులలో నుండి ఒకరిని సర్పంచ్ గా నియమించ వచ్చును. 26(3)
- కొంత పరిమితులతో సర్పంచుగారు తన అధికారాలను లిఖిత పూర్వకంగా ఉపసర్పంచు గార్కి దాఖలు పరచవచ్చు.సె.26 (5)
- ఉపసర్పంచి గారు తను ప్రాథమిక సభ్యులుగా పదవీ కోల్పోయినచో ఉపసర్పంచి పదవీ కూడా కోల్పోతారు . సె.24
- సభ్యులకు ఉపసర్పంచిను ఎన్నుకొను మరియు తొలగించు అధికారము కలదు. రూల్.8 జి.వో.నెం.172,తేది.10.5.2006 సె.245

# వార్డ్ సభ్యులు

## అధికారాలు, విధులు మరియు భాధ్యతలు

[సెక్షన్ . 28]

### వార్డ్ సభ్యులు అధికారాలు లేదా హక్కులు

- ప్రతి సభ్యుడు ఏ విషయము గురించైననూ కార్యదర్శి దృష్టికి తేవచ్చును. సె. 28(1)
- ప్రతి సభ్యుడు తీర్మానమును ప్రతిపాదించ వచ్చును. సె.28(2)
- సమావేశము ఏర్పాటు చేయమని సభ్యులు కోరవచ్చును. (రూల్.4(1) జి.వో.నెం. 227. పం.రా.&గ్రా.అ.(పం) తేది.13.4.1995
- ప్రతి సభ్యుడు కార్యాలయ పనివేళలలో తగిన నోటీసు ఇచ్చి రికార్డులను పరిశీలించ వచ్చును. సె.28(3)
- ప్రజాపంపిణి వ్యవస్థను పర్యవేక్షించుటకు ఇద్దరు సభ్యులను గ్రామపంచాయతి ఎన్నుకొనవచ్చును. జి.వో.నెం.25 .పౌరసరఫరాల శాఖ. తేది.8-06-2007
- తాము ముందుగా పంపిన అంశాలను అజెండాలో చేర్చాలని కోరవచ్చును. అలా అవి అజెండాలో చేర్చినది, లేనిది ప్రశ్నించవచ్చును. జి.వో.నెం.1323, తేది:23.12.1964

# వార్డ్ సభ్యులు బాధ్యతలు

- ❖ వార్డ్ సభ్యులందరూ గ్రామ పంచాయతీ సమావేశానికి తప్పనిసరిగా హాజరవ్వాలి.
- ❖ అజెండా నోటీస్ మూడురోజులముందే అందుతుంది కనుక, అందులోని విషయాలను చదివి సమగ్ర సమాచారంతో హాజరవ్వాలి.
- ❖ పంచాయతీ సమావేశాలకు ఒకరోజు ముందుగానే తమ వార్డ్ ప్రజలతో కలిసి సమావేశమయ్యి అజెండా అంశాలపై చర్చించి, వారి అభిప్రాయాలను కూడా తీసుకోవాలి.
- ❖ సమావేశంలో పాల్గొన్నప్పుడు మొత్తం గ్రామపంచాయతికి బాధ్యులుగా నిర్ణయాత్మకంగా వ్యవహరించాలి.
- ❖ తమకు అవసరమైన సమాచారాన్ని గ్రామ పంచాయతీ నుండి పొందేలా పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలి.
- ❖ పంచాయతీ సభ్యులు, సిబ్బంది, నాయకులు, ప్రజల మధ్యన వారధిగా వ్యవహరించాలి.
- ❖ ఉప సర్పంచ్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టొచ్చు [4 సంవత్సరాల తర్వాత మాత్రమే]
- ❖ గ్రామ పంచాయతీ కార్యాచరణ కమీటీలలో సభ్యునిగా వ్యవహరించుట.
- ❖ గ్రామ పంచాయతీ బడ్జెట్ సమావేశాలలో క్రియాశీలక పాత్ర పోషించాలి.
- ❖ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికకి సంబంధించి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలి.



# ధన్యవాదములు